

**ఘనంగా శివాలయంలో రుద్రాభిషేకం**




బుధవారం 4-2-2026 | పేజీలు : 10

# కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో బీసీలకు పెద్దపీట

- మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం మించి పార్టీ టిక్కెట్ల కేటాయింపు
- అందోలులో రిజర్వేషన్ల హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్
- అన్ రిజర్వుడు స్థానాల్లో కూడా బిసీలకే పార్టీ టికెట్లు
- 20 వార్డుల్లో 14 టికెట్లు బీసీలకే

అందోలు, ఫిబ్రవరి03, (ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో బీసీలకు పెద్దపీట వేసింది. అందోలు-జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతానికి మించి పార్టీ టికెట్లు కేటాయించి పార్టీ పరంగా అత్యధిక స్థానాల్లో బీసీ నాయకులను ఎన్నికల బరిలోకి దింపింది. కాంగ్రెస్ పార్టీ సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీని నెరవేర్చేందుకు రాజ్యాంగపరమైన చిక్కులు ఏర్పడడంతో పార్టీపరమైన రిజర్వేషన్లు కల్పించి బీసీ వర్గ ప్రజల మన్ననలను పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు పార్టీపరంగా మెజారిటీ టికెట్లు కేటాయిస్తూ బీసీల మనసులు గెలుచుకుంటుంది. ఇచ్చిన హామీకి అనుగుణంగా మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీ అభ్యర్థులకు మెజారిటీ స్థానాల్లో పార్టీ టికెట్లు కేటాయించింది. బీసీలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ అందోలు- జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని సగానికి పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు టికెట్ల కేటాయించింది.

**వాస్తవ రిజర్వేషన్లు ఇలా..**

అందోలు-ముగిపేట ఎన్నికల్లో వాస్తవ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

ఎస్సీలకు



2లో







# మెదక్ లో... భారీగా చేరికలు

- మైనంపల్లి వర్సెస్ హరీష్
- ప్రచారం పగలంతా.....మంతనాలు రాత్రంతా
- కుల పెద్దలతో సంప్రదింపులు
- సామాజిక వర్గాల వారీగా సమావేశాలు
- గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు
- ముందస్తుగా హామీలు, నజరానాలు
- కాంగ్రెస్, బిఆర్ ఎస్ అంతు చిక్కని ప్రచారం
- 32 వార్డులకు 1 ఏకగ్రీవం
- 31 వార్డులలో నువ్వా నేనా

2లో



## మహిళ శక్తి భవనం, పాఠశాల కంపౌండ్ వాల్ కు భూమి పూజ

రేగోడు, ప్రజా జ్యోతి(ఫిబ్రవరి 3): తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాలతో రెగోడ్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మహిళ శక్తి భవనానికి, ప్రాథమిక పాఠశాల కంపౌండ్ వాలుకు మంగళవారం సర్పంచ్ పండరీ, పిఆర్ఏఈ విజయ్ కుమార్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటుమియా లు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్ పల్లి డైరెక్టర్ సంగమేశ్వర్, ఫాజిల్, ఉప సర్పంచ్ వినాయక్ రావు, ఉపాధ్యాయురాలు రాజకుమారి, అంగన్వాడీ కార్యకర్త మరియమ్మ, బోయిని సాయిలు, గ్రామస్తులు పండరీ రావు, ఉప్పరి రాజు, గంజి సుభాష్, వీరప్ప ,రాములు, దశరథ్ నాయక్, ర్యాకల బేతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో బీసీలకు పెద్దపీట

అందోలు, ఫిబ్రవరి03, (ప్రజాజ్యోతి):మూడు స్థానాలు, ఎస్టీలకు ఒక స్థానం, బీసీలకు ఆరు స్థానాలు కేటాయించగా అన్ రిజర్వ్ గా పది స్థానాలు కేటాయించారు. కాగా మున్సిపల్ ఎన్నికల్లో బీసీ సమాజానికి న్యాయం చేయాలనే ధ్రుడ నిశ్చయంతో మంత్రి దామోదర రాజనర్సింహ పార్టీ పరంగా బీసీలకు కింది స్థానాలు కేటాయించారు. 2,4,5,6,7,8,9,10,11, 12,13,15,16,19 వరుసగా.. మొత్తం 20 వార్డులకు ఒక స్థానం ఎస్టీలకు, 4 స్థానాలు ఎస్సీలకు, 1 స్థానం ఓసి లకు కేటాయించగా మిగిలిన 14 స్థానాల్లో బిసిలకు పార్టీ పరంగా టికెట్లను కేటాయించింది. 10 అన్ రిజర్వ్డ్ స్థానాల్లో ఒక స్థానం ఎస్సీలకు, మరొక స్థానం ఓసీలకు కేటాయించగా.. మిగతా 8 స్థానాలను బిసిలకే కెటాయించింది.అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో బీసీలు బరిలో దిగుతున్న స్థానాలు ఇవే మొత్తం 20 వార్డులకు గాను రిజర్వేషన్ల నిబంధనల ప్రకారం బీసీలకు ఆరు స్థానాలే దక్కినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అన్ రిజర్వుడు స్థానాల్లో కూడా పార్టీ పరంగా బీసీలకే టికెట్లు కేటాయించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకుంది.

## ఘనంగా శివాలయంలో రుద్రాభిషేకం

అల్లాదుర్గం ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. అల్లాదుర్గంలో వెలసిన పురాతన ఈశ్వరాలయంలో మంగళవారం, గురు స్వామి సదానందం స్వామి, పూజా కార్యక్రమాల, మంత్రోచ్చారణతో ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా స్వామివారికి గణపతి పూజ, రుద్రాభిషేకం, శివ స్తోత్రం, పుష్పార్చన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతో మహిమ గల ఈ ఆలయంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దుర్గయ్య శివ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాలకు మహిళలు, భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర స్వామి, బేతయ్యస్వామి, బాలరాజ్ స్వామి, శివకుమార్ స్వామి, వివిధ గ్రామాల శివ స్వాములతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా2.2కోట్ల గొప్ప అవకాశం..

**విద్యలో ఆశల దీపం.. మిషన్ టెన్త్ క్లాస్!**

**ఆదరించండి అందుకోండి బహుమానం..**

**కల్హే ర్. సర్పంచ్ కోడి గంగారాం**

కల్హే ర్. 3. ఫిబ్రవరి ప్రజా జ్యోతి.సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల కేంద్రమైన లో ప్రత్యేక సమావేశాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కష్టపడి ఇష్టముగా చదివి ఉన్నత శిఖరాలకు అందుకోవాలని అట్టి విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ సంస్థ ద్వారా మొదటి స్థానం అందుకున్న విద్యార్థికి ఐదు లక్షలు బహుమతి ఉంటుంది అలాగే



మొత్తం రెండు రాష్ట్రాల్లో కలిపి 2.2. కోట్ల రూపాయల బహుమానం ఇవ్వడం ముఖ్య ఉద్దేశమని ప్రాంతీయ అధికారి తెలిపారు కల్హే ర్ యువ నాయకుడు సర్పంచ్ కోడి గంగారాం. ఉపసర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ మరియు పిట్ల శంకర్ ఆధ్వర్యంలో శ్రీరాం సంస్థకు చెందిన పోస్టర్ను విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా కోడి గంగారం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీమా చేయించుకోవాలని ధీమాగా ఉండాలని కుటుంబాన్ని ఆదుకోవడానికి మంచి మార్గం కేవలం జీవిత బీమా అని అలాగే విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ఇలాంటి సంస్థలు ఇస్తున్న సహాయ సహకారాలను అంది పంచుకోవాలని తెలిపారు.మిషన్ టెన్త్ క్లాస్ కార్యక్రమం విద్యలో కొత్త ఆశలు . ఓ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన చదువుకో తెలంగాణ వాల్ పోస్టర్ను మంత్రి సంగారెడ్డిలో ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి రాష్ట్రం నుంచి మండల స్థాయి వరకు ఉత్తమ ప్రతిభను గుర్తించడం గొప్ప ప్రయత్నం ప్రశంసించారు.

# మెదక్‌లో... భారీగా చేరికలు

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) పిబ్రవరి 03: పురపాలక పోరు జోరందుకున్నది. ఇప్పటికే పురపాలక ఎన్నికలకు నామినేషన్ల,ఉప సంహారణలు పూర్తి కాగానే పార్టీల పక్షాన అభ్యర్థుల బి ఫామ్ లు అధికారులకు అందజేసే పర్వం మంగళవారం ముగిసింది. మెదక్ పురపాల సంఘం పరిధిలోని ఆయా వార్డుల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల సందడి కొనసాగుతోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, మద్దతు ఇస్తున్న నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. పగలు ప్రచారం చేస్తూనే, రాత్రి వేళ మంతనాలలో నిమగ్నమవుతున్నారు. తమ అనుచరుల్లో ముఖ్యులను రంగంలోకి దించి, ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా మద్దతు కూడగట్టడంలో తలమునకలు అవుతున్నారు. అందుకు కుల పెద్దలను సంప్రదిస్తున్నారు. పోలింగ్ బూత్ల వారీగా ఉన్న ఓట్లను సామాజికవర్గాల వారీగా ఓటర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటములపై ప్రభావం చూపించే పోలింగ్ బూత్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కుల సంఘాల్లో జిల్లా స్థాయి పదవుల్లో ఉన్న వారిని మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.



**పలకరింపులు.. సంప్రదింపులు**

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు కులాలు, మతాల వారీగా ఓటర్లను గుర్తించి పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫోన్లు చేసి, ఆప్యాయంగా పలుకరిస్తూ మద్దతు కోరుతున్నారు. స్థానిక సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తున్నారు. తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇస్తున్నారు. ఉదయం ఓ అభ్యర్థికి మద్దతు ఇస్తూనే, రాత్రి వేళ మరో అభ్యర్థితో కలిసి కాలనీల్లో పర్యటిస్తున్నారు. మీకే ఓట్లు వేయిస్తామంటూ చెప్తూ వారితో మమేకం అవుతున్నారు. ఒక్కక్కరిగా కాకుండా కొంత మందిని వెంటేసుకు వెళ్తున్నారు.వారిని బుజ్జగించి, తమ వెంటే ఉండేలా చూసుకునేందుకు అభ్యర్థులు తంటాలు పడుతున్నారు. తీరా ఎన్నికల వేళకు ఎవరు ఎవరికి మద్దతుగా నిలుస్తారో, విజయానికి సహకరిస్తారో తెలియక సతమతం అవుతున్నారు. మెదక్ పురపాలక సంఘం పరిధిలోని వార్డుల్లో రాజకీయ వేడి రాజుకున్నది.మాజీ ఎమ్మెల్సీ మెదక్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పారుక్ హుస్సేన్ బి ఆర్ పార్టీ 31 మంది అభ్యర్థుల బి ఫామ్ లను ఎన్నికల అధికారులకు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏ కృష్ణ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి లతో కలిసి అందజేశారు. మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను(ఒకటి ఏకగ్రీవం కాంగ్రెస్ )కాంగ్రెస్ 31, బీజేపీ 27, బిఎస్ పి 6,బిఆర్ ఎస్ 31,ఎంఐఎం 5,ఇండిపెండెంట్ 12 మొత్తం 112 అభ్యర్థులు బరిలో ఉన్నారు.

## విద్యాపీఠం మహోత్సవాలకు కారేగాం పరిసర వాసులకు ఆహ్వానం.. ఫసల్ వాది డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి

కల్హేర్.3.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి. కల్హే ర్ మండలానికి సరిహద్దు లో ఉన్న కారేగాం గ్రామాన్ని ఫసల్ వాది విద్యా పీఠం వ్యవస్థాపకులు మహేశ్వర్ శర్మ సిద్ధాంతి సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు 11 రోజులు విద్యా పీఠంలో జరిగే శివరాత్రి మహోత్సవాలకు పరిసరాల నుంచి తరలిరావాలని గ్రామస్థులకు ఆయన ఆహ్వానించారు. మహాశివరాత్రి ఫిబ్రవరి 15న జల లింగార్చన మహోత్సవం జరుగుతుందని చెప్పారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. భక్తి మార్గంలోనే ముఖ్య ఉంటుందని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్ని విధానంలో మనం బ్రతకాలని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని వసుదైక కుటుంబం మనదేశమని ఏ ప నైనా నిష్ట నియమం దిశ సమయం కర్తవ్యం దూరదృష్టి శాంతి



దయా కలిగి ఉండడం వలన ప్రతిదీ అనుకున్న సమయానికి నెరవేర్చే శక్తి పీఠాలలో ఉంటుందని ప్రతి ఒక్కరు ఇటువంటి సదవకాశాలను అందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఆనందంగా జీవించండి

## పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి

## భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ యజ్ఞం



జహీరాబాద్, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ )మనిషి జీవితంలో మనసు శాంతిగా ఉంటేనే నిజమైన ఆనందం లభిస్తుంది. భగవంతుని నామస్మరణతో, సేవాభావంతో జీవిస్తే జీవితం సార్థకమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మాఘమాస బహుళ విదియ సందర్భంగా లోక కళ్యాణార్థం లక్ష జప మృత్యుంజయ యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞంలో గణపతి పూజ, పుణ్యావచనం, యాగశాల ప్రవేశం, హోమాలు, అవాహనలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య మధ్యాహ్నం 1:21 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ప్రతి ఒక్కరు రోజు చిరునవ్వుతో మొదలుపెట్టి, సత్యం, ధర్మ మార్గంలో నడిస్తే ఆనందమే మన సహచరుడవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ్యశ్రీ నందిని శ్రీగిరి మాతాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, ఎల్లన్న, నాగన్న పాటిల్‌తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, సంగారెడ్డి, ఝరాసంగం తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# ఆరో వార్డులో

## మద్దూరి భానుచందర్ ప్రచారం

## ఓటు వేయమని మహిళలకు వినతి



ప్రజా జ్యోతి రామయంపేట ఫిబ్రవరి 2 రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో ఆరో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి మద్దూరు భానుచందర్ మంగళవారం ఉదయం ప్రచారం నిర్వహించారు తనని గెలిపిస్తే ఎల్లప్పుడూ మీతోనే ఉంటూ అహర్నిశలు చేస్తానని ఆయన ఓటర్లతో తెలిపారు బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి దోబివాడ ప్రచారం నిర్వహించారు

# జర్నలిస్టులు ఎదుగుదలకు ఈ డైరీ దిక్సూచి డైరీని కావాలి గుబ్బపు మచ్చేందర్



నారాయణఖేడ్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో జర్నలిస్టుల కోసం రూపొందించిన నూతన డైరీని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుబ్బపు మచ్చేందర్ మాట్లాడుతూ.... జర్నలిస్టులు ఎదుగుదలకు ఈ డైరీ దిక్సూచి కావాలని, జర్నలిస్టుల డైరీ చాలా బాగుందని, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దిన చర్య రాసుకోవడానికి, అధికారుల ఫోన్ నంబర్ లు జోడించడం అభినందనీయమన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే సేవలు అభినందనీయమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ పుండరీకం, నారాయణఖేడ్ మున్సిపల్ 8వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, 4వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, హన్మండ్లు తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జొన్న పంట పై క్షేత్ర సాయి ప్రదర్శన

**అల్లాదుర్గం ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండల పరిధిలోని చేవెళ్ల గ్రామములో జొన్న పంటపై క్షేత్ర స్థాయి ప్రదర్శన కార్యక్రమం మంగళవారం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా సి ఎస్ వి 41 జొన్నరకం మన నేల రకాలలో వాతావరణ పరిస్థితుల్లో జొన్న పంట స్థితిగతులపై ట్రయల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక దిగుబడి తదితర అంశాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, గ్రామ రైతులు, రాయప్ప, నరసప్ప, బోరంచ విట్టల్, నాగన్న, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# గౌడన్నలా ఆడబిడ్డకు ఘనంగా బోనాలు

## శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కు బోనాలు



అల్లాదుర్గం ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం మండలం చిల్వేర్ గ్రామంలో మూడవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గౌడన్నలు ఘనంగా బోనాలు సమర్పిచారు.శివ సత్తుల సిగాలతో ,పోతురాజుల విన్యాసాలతో ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రవక్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వే పెట్టి బోనంజ్యోతి వెలిగించి జాతర కన్నుల పండుగా నిర్వహిస్తారు. వేటపోతు మెడలో వేపమండలు కట్టివ్యాధి నిరోధకశక్తిని పెంచే పసుపు కలిపిన నీరు, వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు.బోనం అంటే భోజనం అని అర్థం. ఆ భోజనాన్ని అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున సంప్రదాయం.ముందుగా ఆ బోనాన్ని ఒక మట్టి కుండలో వండుతారు ఆలావండిన కుండకి సున్నము, పసుపు, కుంకుమ, వేపాకులు కూడా పెడ్తారు అలాగే ఆ కుండా పై ఒక దీపాన్ని ఉంచుతారు.ఇలా వండిన బోనం ఎంత పవిత్ర మైందంటే అంతే శుభ్రమైనది కూడా. అలా వండిన బోనానికి సున్నం, పసుపు, వేపాకులు పెట్టడం వలన ఎటువంటి చెడు క్రిమి కీటకాలు రావు.ఇందులో వాడిన సున్నం, పసుపు, వేపాకులు ఇవ్వన్ని యాంటీ సెప్టిక్, యాంటీ బైయోటిక్ కి సంబంధించినవే కాబట్టి ఇందులోకి ఎటువంటి క్రిమి కీటకాలకు బోనం లోపలికి వెళ్ళే అవకాశం లేదు.అందువలన ఈ బోనానికి ఇంతపవిత్రత, శుభ్రత ఉంటుంది. అందుకే మనం బోనం పై దీపం ఎందుకు పెడతారంటే మనం బోనం ఎత్తుకొని వెళ్ళే దారి కనుక చీకటిగా ఉంటే అప్పుడు మనకు ఆ దీపమే మనకు త్రోవ్వ చూపిస్తుంది అంటే దారిలో వెలుగులు అన్నామాట ఇది బోణం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో దామరాంచ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేష రెడ్డి,సర్పంచ్ శశిధర్ రెడ్డి, శుభాష్ రావు, కిషన్ మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్, లక్ష్మీ అంజా గౌడ్,సీత కిరణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ మల్లమ్మ మల్లయ్య, నర్సారెడ్డి యాదయ్య, నాగప్ప రాం రెడ్డి, మహిపాల్ రెడ్డి,బాల్ రాజు అంజయ్య కిష్టయ్య, జనార్దన్ గౌడ్ దశరథ్ గౌడ్, శ్రీశైలం గౌడ్ ప్రభాకర్ గౌడ్ అరవింద్ గౌడ్ క్రిష్ణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్,శ్రీధర్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఏ ఈ ఓ లకు అదనపు సౌకర్యాలు కల్పించాలి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 03: రైతులకు క్షేత్రస్థాయిలో సేవలు అందించడంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు అదనపు సౌకర్యాలు కల్పించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో విస్తరణ అధికారుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ తో కలిసి మాట్లాడారు. రైతు వేదిక నిర్వహణకు సంబంధించి వెచ్చించిన బిల్లులు, వేదిక నిర్వహణకు సహాయకులను నియమించే విధంగా జిల్లా అధికారులు ఉన్నతాధికా రులకు ప్రతిపాదనలు పంపించాలని కోరారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ తో కలిసి ఆ సంఘం డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మినిస్ట్రియల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి గౌడ్, టీజీవో జిల్లా అధ్యక్షులు విటల్, అధికారులు విన్సెంట్ వినయ్ కుమార్, రుద్ర మూర్తి, టిఎన్జీవో జిల్లా సహ అధ్యక్షులు ఇక్బాల్ పాష, ఉపాధ్యక్షులు రఘునాథరావు, ఏఈఓల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, రాజశేఖర్, నరేందర్ గౌడ్, మాధవి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూరిలో జరిగే మహాసభలకు తరలిరండి

### బిఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు.




మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 3 : కార్మికుల శ్రేయస్సు కోసం నిర్వహించే బిఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు వి లం వ్ర ని చ్చా ర ం. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బిఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి 2500 మంది ప్రతినిధులు వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని వెల్లడించారు. బి ఎం ఎస్ ప్రపంచంలో అతిపెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి చర్చలు జరిపి తీర్మానాలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### - రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, మరియు హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్





సంగారెడ్డి, ఫిబ్రవరి 03 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి ం-

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మరియు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

మోడల్ హౌస్లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



కొల్చారం (ప్రజాజ్యోతి) అప్పులు తీర్చలేక మనస్థాపంతో ఇంట్లో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగ ళవారం మండలంలోని పోతం శెట్టిపల్లి చౌరస్తాలో చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం చౌరస్తా కు చెందిన ఎల్లపురం వెంకటేశం (31) చేసిన అప్పులు తీర్చడానికి కుటుం బంతో షాపూర్ నగర్ రెండు ఏళ్ల క్రితం వెళ్లి అక్కడ కూలి పని చేస్తున్నాడు. కాగా గత నేల 25 న ఓ సారి ఇంటికి వెళ్ళివస్తానని భార్యకు చెప్పి పోతం శెట్టి పల్లి చౌరస్తాకు వచ్చాడు. మధ్యంకు బానిసైనా వెంకటేష్ తిరిగి షాపూర్ కు వెళ్ళలేదు. అయితే మధ్యాహ్నం ఇంట్లోనే వాసానికి ఉరి వేసుకొని ఆత్మ హత్య కు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న భార్య పిల్లలు హుటా హుటీనా చేరుకొని మృతుని పై పడి బోరున విలపించారు. మృతుని భార్య ప్రమీల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ తెలిపారు.

# అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య






సంగారెడ్డి , ఫిబ్రవరి 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని తెలిపారు. అయితే కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు మరియు యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

ఈ సందర్భంగా వైద్య నిపుణులు మరియు అధ్యాపకులు కేన్సర్ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు మరియు ప్రారంభ దశలో గుర్తింపు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ కేన్సర్ మరియు సర్వికల్ కేన్సర్ పై ప్రత్యేక అవగాహన కల్పించి, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే యువతలో పెరుగుతున్న మౌత్ కేన్సర్, లంగ్ కేన్సర్ వంటి వ్యాధులకు ధూమపానం మరియు పొగాకు వాడకం ప్రధాన కారణమని తెలిపారు.కేన్సర్ వ్యాధి నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం మరియు మానసిక ఒత్తిడి నియంత్రణ ఎంతో అవసరమని నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సౌకర్యాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. కేన్సర్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు భయాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు మరియు సమాచార పత్రాలు పంపిణీ చేయబడింది. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, న్యాయ అవగాహన మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కేన్సర్ వ్యాధిపై సమగ్ర అవగాహన పెంపొందించబడింది.











# ప్రజలు ఆశీర్వదించి బి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులకు గెలిపించండి

## అభ్యర్ధులకు బి ఫామ్ లు అందజేత మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రజలు ఆశీర్వదించి బి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించలని, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు బి ఫామ్లను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. గెలుపు గుర్రాలను రంగంలోకి దించనన్నారు. ఎన్నికల ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.....మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి బీ ఫామ్ లను అందజేశారు. 1వ వార్డు అభ్యర్థిగా ర్యాకల అంజలి గోపాల్. 2వ వార్డు అభ్యర్థిగా మంజుల దుర్గయ్య, 3వ వార్డు అభ్యర్థిగా స్వప్న అభిషేక్ షెత్కార్. 4వ వార్డు అభ్యర్థిగా అభిషేక్ షెత్కార్,5వ వార్డు అభ్యర్థిగా శేఖర్,6వ వార్డు అభ్యర్థిగా సతీష్ కుమార్,7వ వార్డు అభ్యర్థిగా విజయ్ బుజ్జి,8వ వార్డు అభ్యర్థిగా నాగరాజు,9వ వార్డు అభ్యర్థిగా జ్యోతి సత్యం చారి,10వ వార్డు అభ్యర్థిగా సనా సుల్తానా సయ్యద్ ఆసిఫ్,11వ వార్డు అభ్యర్థిగా వర్ష నగేష్,12వ వార్డు అభ్యర్థిగా పరశురాం,13వ వార్డు అభ్యర్థిగా మిట్టు,14వ వార్డు అభ్యర్థిగా అమ్రిన్ ముజామిల్, 15వ వార్డు అభ్యర్థిగా రుబిన బేగం నజీబ్.గార్లకు బీ ఫామ్ లను అందజేశారు.నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజలు కారు గుర్తుపైన ఓట్లు వేసి మా యొక్క అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.